క్లుప్తంగా

ఘనంగా చండీయాగం



చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: కొత్తపేటలో కొలువైన ముత్యాలమ్మతల్లి తీర్థంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మంగళవారం చండీహోమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వహకుడు, ఆలయ ధర్మకర్త మద్దాల భాస్కరరావు ఆధ్వర్యంలో పురోహితుడు రామశర్మ పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9వ తేదీన అనుపోత్సవం నిర్వహిస్తామన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నెల్లిమర్ల: స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. కార్యాలయానికి విచ్చేసే సందర్శకులు, ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పందుల మృత్యువాతపై ఆరా



కమిషనర్‌తో చర్చిస్తున్న ఎ.డి చక్రవర్తి

నెల్లిమర్ల: పట్టణంలో వందల సంఖ్యలో పందులు మృత్యువాత పడడంపై పశుసంవర్ధక అధికారులు ఆరాతీశారు. ఆ శాఖ ఎ.డి చక్రవర్తి నగర పంచాయతీ కమిషనర్ బాలాజీప్రసాద్‌తో మంగళవారం మాట్లాడారు. అంతు తెలియని వ్యాధితో చనిపోతున్న పంది రక్త నమూనాలను సేకరించి, విజయవాడలోని వ్యాధి నిర్ధారణ ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. అలాగే పట్టణంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, నివారణ చర్యలు తీసుకుంటామన్నారు.

మాధవ్‌ను గెలిపిస్తేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

- బీజేపీ నాయకుడు జీవీఎల్ నర్సింహారావు



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు

విజయనగరం గంటస్తంభం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన పీవీఎన్ మాధవ్‌ను గెలిపిస్తే ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం విజయనగరం వచ్చిన ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఆరేళ్ల పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని, సీనియర్ నాయకులు కుసుమంచి సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏపీఎంగా విజయలక్ష్మి



అవార్డు అందుకుంటున్న ఏపీఎం విజయలక్ష్మి

డెంకాడ: ఉత్తమ ఏపీఎంగా మండలానికి చెందిన విజయలక్ష్మి ఎంపికైంది. ఈ మేరకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో సెర్ప్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంగళవారం అవార్డు అందుకుంది.

ఉత్తమ మండల సమాఖ్యగా 'నెల్లిమర్ల'



అవార్డు అందుకుంటున్న సమాఖ్య ప్రతినిధులు

నెల్లిమర్ల: ఉత్తమ మండల సమాఖ్య అవార్డు నెల్లిమర్లకు దక్కింది. డీఆర్‌డీఏ ద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సదుపాయాలను గ్రామైక్య సంఘాల సభ్యులకు పూర్తిస్థాయిలో అందజేస్తున్నందుకు ప్రభుత్వం ఉత్తమ అవార్డును ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో మంగళవారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సెర్ప్ సీఈఓ, పీఆర్ అండ్ ఆర్‌డీ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ రాజశేఖర్ చేతులమీదుగా సమాఖ్య ప్రెసిడెంట్ పతివాడ రమణమ్మ, వైస్ ప్రెసిడెంట్ యడ్ల కాంతమ్మ అవార్డు అందుకున్నారు. సమాఖ్య ప్రతినిధులను డీఆర్‌డీఏ పీడీ కల్యాణచక్రవర్తి, ఏసీ సీతారామయ్య, ఏపీఎం ఎల్. సత్యనారాయణ, తదితరులు అభినందించారు.

సుధాకర్ గెలుపుతో..

ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- సీతంరాజుకు మద్దతుగా వాడవాడలా ప్రచారం



విజయనగరం : సీతంరాజుకు మద్దతుగా బ్యాంక్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



విజయనగరం: ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు



విజయనగరం: ఓటు వేయాలని కోరుతున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



నెల్లిమర్ల: నెల్లిమర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు



నెల్లిమర్ల: జరజాపుపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



పూసపాటిరేగ : కొప్పెర్లలో ప్రచారం నిర్వహిస్తున్న అప్పలనాయుడు, తదితరులు

విజయనగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపిస్తే ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 42, 15వ డివిజన్‌లలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు కోలగట్ల తమన్నశెట్టి, డాక్టర్ వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజారంజక పాలనను, నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న అభివృద్ధిని సీతంరాజుకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి కళావతి, దాసరి సత్యవతి, అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, యవర్ల కుమారస్వామి, పిన్నింటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలి

సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోలగట్ల కృష్ణారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పలు బ్యాంకులలో ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో మారం బాలబ్రహ్మారెడ్డి, చిట్టిల రాంబాబు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ మద్దతుగా..

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కోరారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. వారి వెంట ఇసరపు రేవతీదేవి, కనకల సుజాత, రేగాన రూపాదేవి, తాళ్లపూడి సంతోషి, ముచ్చు లయ, వజ్రపు సత్యగౌరి, షకీల్, జాకీర్, ముద్దాడ రమణి, తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో..

నెల్లిమర్ల: నగర పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణారావు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేశ్, సచివాలయ కన్వీనర్ రవ్వ నాగేంద్రవర్మ, తదితరులు ప్రచారం నిర్వహించారు. జరజాపుపేటలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, నల్లి శ్రీను, తదితరులు స్థానిక ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు.

ఆశీర్వదించండి..

పూసపాటిరేగ : సీతంరాజు సుధాకర్‌కు ఓటుతో ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని కొప్పెర్ల, నడిపల్లి, ఎరుకొండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, అల్లాడ రమేష్, ఎన్.సత్యనారాయణరాజు, పి.లక్ష్మీనారాయణ, గుజ్జు సురేష్‌రెడి, దాడిశెట్టి త్రినాథరావు, ఎల్.రాజారావు, టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్ల జాతరకు పోటెత్తిన భక్తులు



భోగాపురం కనకదుర్గమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

భోగాపురం: మండలంలోని భోగాపురం, పోలిపల్లి గ్రామాల్లో కనకదుర్గ, పైడితల్లి జాతరలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకలు కందుల రఘుబాబు, ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, కొమ్మూరు సుభోషణరావు, పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, కర్రోతు వెంకటరమణ, పతివాడ రామకృష్ణ, కర్రోతు శ్రీనివాసరావు, తదితరులున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ కేవీవీ విజయనాథ్, ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

దమ్మున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

- దమ్మున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య
- ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి
- ఘనంగా శిష్టకరణాల సంఘీభావ సభ



శిష్టకరణాల సంఘీభావ సభలో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి

గోపాలపట్నం: దమ్మున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, టీటీడీ పాలక మండలి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో శిష్టకరణాల సంఘీభావ సభ ఘనంగా నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ శిష్ట కరణాలు రాజులకు పాఠాలు చెప్పేవారు.. ప్రజలకు మేలు చేసే శాసనాలు తయారు చేసే వారిగా కీర్తి గడించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శిష్టకరణాలను బీసీల్లో చేర్పించామని తెలిపారు. ఆ బాధ్యత వైఎస్సార్ తనకే అప్పగించారని పేర్కొన్నారు. ఇపుడు ఆయన తనయుడు బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయడానికి నిస్వార్థంగా పని చేస్తున్నారని తెలిపారు. శిష్టకరణాలకు ఓబీసీ కేటగిరిలో చేర్పించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ అంశం కేంద్ర ప్రభుత్వంలో ఉందని దీని కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిద్దామని ఓబీసీల్లో శిష్టకరణాలను చేర్పిద్దామన్నారు. విజన్ ఉన్న నాయకుడు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన సీతంరాజు సుధాకర్‌కు మద్దతివ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో శిష్టకరణాల సమస్యలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రను పరిపాలన రాజధాని చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. వరుస సంఖ్య 3లో ఉన్న సీతంరాజు సుధారక్ పేరు ఎదురుగా 1వ నంబర్ అంకె వేయాలని కోరారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శిష్టకరణాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనుషాపట్నాయక్, బీసీ కార్పొరేషన్ సభ్యుడు పక్కి దివాకర్, శిష్టకరణాల సంఘం జాతీయ అధ్యక్షుడు డీవీ కృష్ణారావు, రాష్ట్ర అధ్యక్షుడు పోలు మహంతి ఉమామహేశ్వరరావు, డబ్బీరు వెంకటరావు, బీఆర్ఎం పాత్రో, బి. హరిబాబు, డి. చంద్రమౌళి, కుప్పిలి గణేష్, వైటపల్లి గోవిందు పాల్గొన్నారు.

కొండవెలగాడ సచివాలయానికి పురస్కారం

నెల్లిమర్ల రూరల్: మూడేళ్లలో నాలుగు బాల్య వివాహాలను అడ్డుకున్న కొండవెలగాడ సచివాలయానికి ఉత్తమ పురస్కారం లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆనంద గజపతి ఆడిటోరియంలో మంగళవారం జరిగిన వేడుకల్లో సచివాలయ, ఐసీడీఎస్ సిబ్బందికి కలెక్టర్ సూర్యకుమారి, ఎస్పీ దీపికాపాటిల్ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ సత్యవతి, సూపర్‌వైజర్ రాధిక, మహిళ సంరక్షణ కార్యదర్శి ఆరుద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

- వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి



సంగంరెడ్డి బంగారునాయుడు

విజయనగరం: వైఎస్సార్‌సీపీ సంస్థాగత నియామకాల్లో భాగంగా రెండోసారి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా నియామకం కావడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, రెండోసారి పదవీ బాధ్యతలు అప్పగించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా యువజన విభాగం పని చేస్తుందన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

నెల్లిమర్ల రూరల్: మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా రవాణా శాఖ వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ ప్రతినిధులు కొండవెలగాడలోని బంగారమ్మను మంగళవారం కలిసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం జగనన్న పాలనలో అన్ని రంగాల్లోనూ మహిళలకు మంచి జరిగిందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని కూడా మహిళల ఖాతాల్లోనే వేస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆర్టీసీలో పని చేసే మహిళ ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సభ్యులు శ్రీధర్, టీఎస్ రావు, శ్రీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం ఆహారం

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లక్ష్మీకుమారి



విద్యార్థినులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీకుమారి

విజయనగరం ఫూల్‌బాగ్: నగరంలోని మహారాణిపేటలో ఉన్న గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బీహెచ్‌వీ లక్ష్మీకుమారి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నదీ, లేనిదీ ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లైతే తమ కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎల్లప్పుడూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందన్నారు. గిరిజన సంక్షేమశాఖ వార్డెన్లు వి. సంతోష్‌కుమార్, పి. నాగమణి, వి. లక్ష్మీప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం ఫూల్‌బాగ్: సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని హమాలీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. కామేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని హమాలీస్ యూనియన్ల (ఏఐటీయూసీ) కార్మికులంతా దాసన్నపేట వద్ద గల సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముళ్ల నరసింహులు, ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు , రఘురాం, శ్రీరామ్, గోపి, రామకష్ణ, రాజు నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

డెంకాడ: భూముల రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి కోరారు. మండలంలోని చొల్లంగిపేట పంచాయతీ ముంగినాపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో భూసర్వే కార్యక్రమం ప్రారంభం కావడంతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు మేలు చేయాలన్న మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం భూముల రీ సర్వే చేపడుతోందన్నారు. సమావేశంలో చొల్లంగిపేట, డి.కొల్లాం సర్పంచ్‌లు కోరాడ కనకరాజు, అట్టాడ కృష్ణ, సర్వే అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రోగులకు నాణ్యమైన భోజనం

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ రోగులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు, జిల్లా మేనేజర్ డి. రాంబాబు అన్నారు. స్థానిక తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలు గురించి తెలుసుకోవాలన్నారు.